# BRICS విదేశీ మంత్రుల సమావేశము పై ప్రెస్ రిలీస్ (న్యూ యార్క్, 25 సెప్టెంబర్, 2014)

సెప్టెంబర్ 26, 2014

69 వ ఐక్య రాజ్య సమితి సాధారణ సభ సమావేశపు ఆవరణలో BRICS విదేశీ మంత్రులు 25 సెప్టెంబర్, 2014 న సమావేశమయ్యారు.

పరస్పరము లాభదాయకమైన భాగస్వామ్యము, కలుపుకు పోయే మరియు సూటి ధోరణి లో, మంత్రులందరూ సమగ్ర సహకారము మరియు దగ్గరి ఆర్ధిక భాగస్వామ్యము అనే BRICS కమిట్మెంట్ ను పునరుద్ఘాటించారు.

మంత్రులు VI శిఖర సమ్మేళనము నిర్వహించినందుకు బ్రజిల్ ను అభినందించారు మరియు ఫోర్తాలేజా కార్యాచరణ ప్రణాళిక విజయవంతముగా  అమలు జరగుటను గమనించారు.  న్యూ డెవలప్మెంట్ బాంక్ మరియు కంటిన్జెంట్ రిజర్వ్ అరేంజ్మెంట్ ఏర్పాటు చేయాలని శిఖర సమ్మేళనములో తీసుకున్న నిర్ణయములు BRICS సహకారాన్ని కొత్త ఎత్తులకు తీసుకువెళ్ళటానికనీ వారు నొక్కి చెప్పారు.  ఫోర్తాలేజా డేక్లరేషన్ లో చెప్పిన విధముగా త్వరగా ఓ సమావేశము ఏర్పాటు చేసి BRICS అంతర్గత ఆర్ధిక, వ్యాపార మరియు పెట్టుబడుల సహకారాన్ని ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరాన్ని వారు పునరుద్ఘాటించారు.

ప్రస్తుత UN ఎజెండా లో వున్న విషయాలని చర్చిస్తూ, మంత్రులు ఈ క్రింది విషయాలను చెప్పారు:

2015 వ సంవత్సరము ఐక్య రాజ్య సమితి ని కనుగొన్న మరియు రెండవ ప్రపంచ యుద్ధము ముగిసిన 70 వ వార్షికోత్సవముగా వారు గుర్తు తెచ్చుకొన్నారు. మానవ చరిత్రలో ముఖ్యమైన ఈ రెండు ఘట్టాల కు నివాళులు అర్పించేందుకు స్మారక కార్యక్రమములు చేసేందుకు వారు UN కు తమ మద్దతు తెలిపారు మరియు మానవ జాతి ప్రగతికి మరియు అభివృద్ధి కొరకై ప్రపంచ శాంతి మరియు భద్రతను నెలకొల్పి వుంచాలన్న మరియు UN చార్టర్ చెపుతున్న ఓ సరైన మరియు పద్ధతైన అంతర్జాతీయ వ్యవస్థ ను కాపాడుకోవాలన్న BRICS సభ్యుల నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు. ఇంకా వారు అంతర్జాతీయ సమస్యలను మెరుగుగా ఎదుర్కొనేందుకు UN ను, ముఖ్యముగా భద్రత మండలిని, సమర్ధవంతముగా మరియు ప్రతిభావంతముగా, మరియు మరింత ప్రతినిధ్వతముతో అవడానికి సమగ్ర సంస్కరణల అవసరాన్ని నొక్కి చెప్పారు.

వారు ఇస్రాయెల్ మరియు పాలెస్టిన పక్షాలకు కాల్పుల విరమణ కాలాన్ని జాగ్రత్తగా వుంచటానికి అన్నీ ప్రయత్నాలు చేయాలని మరియు బలప్రయోగ ఘటనలు పునరావృత్తం కాకుండా గాజ స్ట్రిప్ లో నిలకడ గలిగిన సంధి జరగాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యలో శత్రుత్వములను అపటానికి ఈజిప్ట్ పోషించిన పాత్రను వారు అమితముగా మెచ్చుకొన్నారు.

అంతర్జాతీయ చట్టముకు మరియు ఇస్రాయెల్ మరియు మిగతా అందరి పొరుగు దేశాలతో భద్రత మరియు శాంతితో కూడిన జీవనముతో 1967 లో వున్న సరిహద్దులతో ఒక స్వతంత్ర, ఆచరణీయ మరియు అవిచ్చిన్న పాలెస్టినే రాజ్యము రావాలన్న అంతిమ లక్ష్యము కలిగిన సంబంధిత UN రిసలుషన్స్ కు అనుగుణముగా ఇస్రాయెల్ మరియు పాలెస్టిన పక్షాల మధ్య వెంటనే చర్చలు మొదలవటానికి BRICS సభ్య రాజ్యాలు తమ మద్దతు తెలిపాయి. వారు అంతర్జాతీయ సంస్థలకు, ముఖ్యముగా ఐక్య

రాజ్య సమితి భద్రత మండలికి, ఈ లక్ష్యము నెరవేరటానికి కృషి ద్విగుణీకృతం చేయాలని పిలుపు నిచ్చారు.

గాజా లో ప్రస్తుతం వున్న కఠిన మానవతా పరిస్తితి పై వారు ఆందోళన వ్యక్తపరిచారు. గాజా స్ట్రిప్ పునర్నిర్మాణము పై కైరో లో ఈ అక్టోబర్ లో అంతర్జాతీయ దోనర్ కాన్ఫరన్స్ నిర్వహించాలన్న ఈజిప్ట్ మరియు నార్వే ల ఆలోచనను BRICS సభ్య రాజ్యాలు సమర్ధించాయి. ఇలాంటి అడుగుల అమలు తరువాత వాటికి సంబంధించిన చర్యలు అంటే గాజా లో వున్న దిగ్బంధము ఎత్తివేసే చర్యలు మరియు అరబ్ పీస్ ఇనీషియేటివ్ మరియు PLO యొక్క రాజకీయ ప్లాట్ఫాం ఆధారముగా పాలెస్టినే భూభాగాలలో పరిపాలన ఐక్యత పునరుద్ధరించటానికి పాలెస్టినే లో సయోధ్య పెంపొందించే చర్యలు వెంటనే జరగాలని మంత్రులు నొక్కి చెప్పారు.

ఆఫ్ఘనిస్తాలోని ఇద్దరు ఆఫ్ఘన్ నాయకుల మధ్య ఏర్పడిన అంగీకారాన్ని మంత్రులు స్వాగతిస్తూ, ఓ బలమైన, అభివృద్ధికరమైన మరియు శాంతియూత దేశమును ఏర్పాటు చేయటానికి కొత్త అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వము చేసే ప్రయత్నాలకు తమ మద్దతును తెలిపారు.

ఆఫ్రికా లో గొడవలు జరుగుతున్న ప్రదేశములను మరియు వాటి వల్ల ఇతర రాజ్యాలలో ప్రభావితమౌతున్న భద్రత మరియు స్థిరత పై మంత్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆఫ్రికన్ యూనియన్ మరియు దాని పీస్ అండ్ సెక్యూరిటి కౌన్సిల్ ఇంకా UN మరియు అంతర్జాతీయ సంస్థలతో కూడి, ఆఫ్రికా లో వున్న సమస్యలను ఆఫ్రికా ప్రజలు తీర్చుకోవాలన్న తమ అందరి అభిప్రాయాన్ని వారు చెప్పారు.

మధ్యంతర ఆఫ్రికన్ కెపాసిటీ ఫర్ ఇమీడియట్ రెస్పాన్స్ టు క్రైసిస్ (ACIRC) మరియు ఆ పై వచ్చే ఆఫ్రికన్ స్టాండ్-బై ఫోర్స్ ఏర్పాటు కు మార్గాలు అన్వేషించటానికి మరియు తక్షణ ఏర్పాటు కొరకు BRICS రాజ్యాల విదేశీ మంత్రులు తమ ఆసక్తిని వెలిబుచ్చారు.

వెస్ట్ ఆఫ్రికన్ దేశములలో ఎబోల వైరస్ ప్రబలటాన్ని మరియు దాని ప్రభావము పై BRICS సభ్య రాజ్యాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి వ్యాపించకుండా నిరోంధించాల్సిన అవసరాన్ని మంత్రులు నొక్కి చెప్పారు. UN మిషన్ ఫర్ ఎమర్జెన్సీ ఎబోల రెస్పాన్స్ ఏర్పాటును ఈ సందర్భముగా స్వాగతిస్తూ, వారు ప్రభావిత దేశాలు ఈ విపత్తు ను సమర్ధవంతముగా ఎదుర్కొనేందుకు, అన్నీ సంబంధిత UN సంస్థలు, WHO తో సహా, సమగ్రమైన మరియు త్వరిత మద్దతు వారికి ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా వారు, 25 సెప్టెంబర్ న ఎబోల వ్యాప్తి పై UN సెక్రెటరీ జనరల్ ఏర్పాటు చేసిన ఉచ్ఛ స్థాయి సమావేశమును సమర్ధించారు. ఈ వ్యాధి నిరోధానికి జరుగుతున్న అంతర్జాతీయ కృషిలో ప్రతి BRICS దేశము తన వంతు సాయాన్ని అందించారు.

ఉక్రయిన్ లో శాంతి మరియు స్థిరత్వము యొక్క ప్రాముఖ్యత ను మంత్రులు నొక్కి చెప్పారు. ట్రైలాటెరల్ కాంటాక్ట్ గ్రూప్ తో సంప్రదింపుల తరువాత 4 సెప్టెంబర్ న సంతకమైన ప్రోటోకాల్ ను మరియు ఆ ప్రోటోకాల్ అమలు పై 20 సెప్టెంబర్ 2014 న సంతకమైన మెమోరాండమ్ ను వారు స్వాగతిస్తు, ఈ ఒప్పందాల లోని షరతులను పాటిస్తారని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

విదేశీ తీవ్రవాద యోధుల పై 24 సెప్టెంబర్ 2014 న చేసిన UN భద్రత మండలి రిసోలుషన్ ను సమర్ధిస్తూ, విదేశీ తీవ్రవాద యోధుల వల్ల ముప్పును ఎదుర్కొనటానికి వారి నియామకము, సరిహద్దులలో రాక పోకలు ఆపడం లో మరియు వారి ఆర్ధిక

మద్దతులను విచ్ఛిన్నము చేయడం లో అంతర్జాతీయ దేశాలు కలిసికట్టుగా కృషి చేయాలని మంత్రులు పిలుపు నిచ్చారు.

2015 లో ఉఫా లో జరగనున్న VII BRICS శిఖర సమ్మేళన ఏర్పాట్ల గురించి రష్యన్ పక్షం తమ భాగస్వాములకు వివరించారు. ఈ జట్టు లో వ్యూహాత్మక దృష్టిని నిలిపి వుంచాలన్న తమ ఆసక్తిని రష్యా నొక్కి చెపుతూ, నూతన అంశాలు మరియు సహకార పద్ధతులపై తరువాత రష్యన్ చైర్ పర్సన్ అందరితో పంచుకొంటారని చెప్పారు.

UN సాధారణ సభ 69 సెషన్ లో BRICS సభ్యుల చొరవలను మిగతా సభ్యులు సమర్ధించే అవకాశాలను వారు చర్చించారు.

న్యూ యార్క్

సెప్టెంబర్ 25, 2014